# ఆర్డీఎస్ ను కూడా తుంగభద్ర బోర్డు లోకి తీసుకురావాలి

**మాజీమంత్రి వి .శ్రీనివాస్ గౌడ్**

హైదరాబాద్ ఆగస్టు 25 జన తెలంగాణ
తుంగభద్ర నుంచి నీటి కోసం తెలంగాణ ప్రభుత్వం నుంచి బోర్డుకు ఇండెంట్ పట్టలేదుకర్ణాటక, ఏపీ నీటిని వాడుకుంటున్నా... తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ అన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏం చేస్తున్నారు... కనీసం పట్టించుకోవడం లేదా?రేపో, మాపో నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందిస్తాం అని తెలిపారు ఆర్డీఎస్ ను కూడా తుంగభద్ర బోర్డు లోకి తీసుకురావాలిఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు కోసం కర్ణాటక భూసేకరణ చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ ఆరోపించారు వెలిగొండను ఈ నెల 31న ప్రారంభిస్తోంది, వరద లేని సమయంలో ప్రారంభిస్తున్నారుకొంత మంది చేసే కుట్రల వల్ల నీటి యుద్ధాలు వచ్చే పరిస్థితి కనిపిస్తోందిపాలమూరు ప్రాజెక్టులు ఎండబెట్టి వారు నీరు తీసుకునేలా వదిలిపెడుతున్నారనీ తెలిపారు ముఖ్యమంత్రి నోరు మెదపడం లేదు, మంత్రి ఉత్తమ్ కు సోయి లేదుఅంతర్గత కుమ్ములాటలు తప్ప... రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదుట్రిబ్యునల్ ముందు వాదనల కోసం వెలిగొండను కావాలని ప్రారంభిస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలనీ డిమాండ్ చేశారు పోతిరెడ్డిపాడు ద్వారా తరలిస్తున్న నీటికి లెక్కే లేకుండా పోయిందనీ తెలిపారు బుల్లెట్ ట్రైన్ వస్తే... హైదరాబాద్ నుంచి అమరావతికి రోజూ అప్ అండ్ డౌన్ చేస్తారనీ 74 లక్షల మందికి సగం నీళ్లు అడిగితే... రెండు కోట్ల మంది పరిస్థితి ఏమిటి?గత పదేళ్లు ఈ పరిస్థితి లేదుపాలమూరు పంపులు నడపవద్దని ఏపీ సీఎం చెబుతున్నారా?కాళేశ్వరంపై విపరీతంగా దుష్ప్రచారం చేశారు... మరమ్మత్తులు చేయలేదనీ వెల్లడించారు ఇపుడు ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూపీఆర్ఎస్ స్పష్టంగా తేల్చాయి కదాఇప్పటికైన పాలమూరు, కన్నేపల్లి పంపులు ఆన్ చేయాలన్నారు ఎల్ నినో పేరుతో నీరు ఇవ్వకపోతే రైతులు ఊళ్లలో తిరగనివ్వరు... జాగ్రత్తప్రభుత్వం ఇంకా మొద్దు నిద్రపోతే ఎలా?పంటలు ఎండబెడితే ఊరుకునే ప్రసక్తే లేదు అన్నారు ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ తరపున పెద్ద ఎత్తున



ఉద్యమిస్తాం అని నియోజకవర్గంలో ఉన్న పంపులు ఆన్ చేయకపోతే మంత్రి జూపల్లి ఎందుకు మాట్లాడడం లేదు?పోతిరెడ్డిపాడు ద్వారా నీరు తీసుకుంటున్నా... వెలిగొండ ప్రారంభిస్తున్నా నోరు మెదపడం లేదనీ స్పష్టం చేశారు నాపై వచ్చిన ఆరోపణలు చూసి షాక్ అయ్యానుఅమ్మాయి బాబాయ్ నాతో మాట్లాడారు, ఎలాంటి సంబంధం లేదని చెప్పారుగతంలో ఒక ఉద్యోగి తప్పు చేశారని చెబితే అతన్ని వెంటనే ఉద్యోగంలో నుంచి తీసివేశాననీ గుర్తు చేశారు ఎంతో ఆదరించి ప్రోత్సహించారని చెప్పారుబీజేపీ, కాంగ్రెస్ లో కొందరు లోఫర్ గాళ్లు ఎదుటి వ్యక్తిని డ్యామేజ్ చేయాలని ప్రయత్నిస్తున్నారనీ పేర్కొన్నారు ఆ అమ్మాయి ఏదో మాట్లాడితే రెండు పార్టీలు తప్పుగా ప్రచారం చేస్తున్నారుబీఆర్ఎస్ కు ప్రజల్లో ఆదరణ ఉందని, నేను సమస్యలపై మాట్లాడుతున్నానని నా వ్యక్తిత్వం దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారనీ అన్నారు చీప్ ట్రిక్స్ కు పాల్పడుతున్నారుచట్టపరంగా చర్యలు తీసుకుంటాం, న్యాయవాదులతో మాట్లాడుతున్నానని తెలిపారు ...మాజీ ఎమ్మెల్యే జై పాల్ యాదవ్ ...రాష్ట్ర రైతాంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదనీ పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు పై అవగాహన లేదనీ స్పష్టం చేశారు 300 కిలో మీటర్లు ప్రవహించే కృష్ణా నది పై రేవంత్ రెడ్డికి అసలే అవగాహన లేదు.జూరాల ప్రాజెక్టు సామర్థ్యం 6.5 ౦వీజ లు మాత్రమే భీమా , నెట్టెంపాడు క్రింద పంటలు ఎండిపోతున్నాయనీ మండిపడ్డారు తుంగభద్ర పై ఉన్న =ఙూ కు 90 వేల ఎకరాల రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారు.తెలంగాణ రాకముందు పాలమూరు అత్యంత పేద జిల్లా. అని కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత వలసలు వెళ్లిన వారు తిరిగి వచ్చారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నార్లపూర్ పంపులు ఆన్ చేశారనీ గుర్తు చేశారు పాలమూరు రైతాంగం పట్ల రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి లేదు కాబట్టే నిర్లక్ష్యం...!మూడు బడ్జెట్ లలో పాలమూరుకు ఒక్క రూపాయి ఇవ్వలేదు.27 వేల కోట్ల రూపాయలు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు కేసీఆర్ ఖర్చు చేశారనీ తెలిపారు పాలమూరు నుంచి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి రైతులకు చేసింది ఏం లేదు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి భూములు కబ్జా చేయడమే సరిపోతుందన్నారు రైతుల గురించే మాట్లాడే అర్హత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు లేదు.ఉత్తమ్ కుమార్ రెడ్డివి అన్ని ఉత్తర ప్రగల్భాలే . అని ఎన్నికల ముందు ఓట్ల కోసం రైతులను ఈ ప్రభుత్వం మభ్యపెట్టింది.కాకమ్మ కబుర్లు మాని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామన్నారు (ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు )

# బజార్‌ఘాట్‌లో ప్రజా బాట -- బస్తీ బాట వాక్ అలాంగ్ ది లైన్ కార్యక్రమం

హైదరాబాద్ ఆగస్టు 25 జన తెలంగాణ
ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిత్తల్ ఇచ్చిన ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన, సురక్షితమైన విద్యుత్ సరఫరాతో పాటు ఉత్తమ సేవలను అందించాలనే లక్ష్యంతో బజార్‌ఘాట్ ప్రాంతంలో ప్రజా బాట -- బస్తీ బాట వాక్ అలాంగ్ ది లైన్ కార్యక్రమం నిర్వహించారు.

౦+ూాణజూ జవీణ జితేష్ వి. పాటిల్ గారి ఆదేశాల మేరకు డైరెక్టర్ (కమర్షియల్) చ. చక్రపాణి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు జజు/మెట్రో జోన్ కరుణాకర్ బాబు పులిపాటి, ాజు/హైదరాబాద్ సెంట్రల్ రమేష్ సాముద్రాల, ఙజు/మెహదీపట్నం సుధీర్ థోరట్, ాణజు/ఙూ/ఏసీ గార్డ్స్ విజయ్ కుమార్ కొల్చెల్మా మరియు ాజు/ఙూ/ఏసీ గార్డ్స్ నజీర్ సయ్యద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు బజార్‌ఘాట్ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ మౌలిక వసతులను పరిశీలించారు. అవసరమైన చోట లోపభూయిష్టమైన చిన్నపాటి విద్యుత్ పరికరాలను గుర్తించి మార్పులు చేశారు. అధికారులు స్థానిక విద్యుత్ వినియోగదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకోవడంతో పాటు విద్యుత్ సేవల మెరుగుదలకు సంబంధించి వారి సలహాలు, సూచనలు మరియు అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వినియోగదారులు విద్యుత్ శాఖ అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యుత్ సరఫరా మరియు సేవలపై సానుకూలంగా స్పందించారు.

విద్యుత్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్త, ఇంటి వ్యర్థాలు లేదా నిర్మాణ



వ్యర్థాలను వేయరాదని అధికారులు సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ మరియు దాని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా, సురక్షితంగా మరియు ఎటువంటి అడ్డంకులు లేకుండా ఉంచాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు పక్కనే ఉన్న కొబ్బరి బొండాల బండిని తొలగించాలని కూడా సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, కొత్త కనెక్షన్లు, అదనపు లోడ్లు మరియు ఇతర అర్హత కలిగిన సేవలను నిర్ణీత ాూా కాలపరిమితిలో విడుదల చేయాలని ఆదేశించారు.

అలాగే, అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం యూజర్ ఛార్జీలు మాత్రమే వసూలు చేయాలని, వినియోగదారుల నుంచి ఎటువంటి అదనపు లేదా అనధికారిక మొత్తాన్ని వసూలు చేయరాదని స్పష్టం చేశారు.

విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు 1912, ఖీూజ నంబర్ 87124700024, చాట్‌బాట్ నంబర్ 8712441912 లేదా సంబంధిత ాజు నంబర్ 8712469985ను సంప్రదించవచ్చని తెలిపారు.

వినియోగదారులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన మరియు విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా అధికారులు వినియోగదారుల అవసరాలను నేరుగా తెలుసుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో విద్యుత్ సేవల పరిస్థితిని పరిశీలించారు. వినియోగదారుల సానుకూల స్పందనతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. లైన్ పనులు చేపట్టే సమయంలో అన్ని భద్రతా జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. లైన్‌పై పని ప్రారంభించే ముందు రెండు వైపులా ఎర్తింగ్ చేయడం, అవసరమైన చోట ఎల్.టి. ఫ్యూజ్‌లను తొలగించడం, ఇన్వర్టర్లు మరియు రూఫ్‌టాప్ సోలార్ నుంచి బ్యాక్ సప్లై వల్ల ఏర్పడే ఇండక్షన్‌ను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఏ.బి. స్విచ్‌ను తెరిచే సమయంలో మూడు బ్లేడ్లు కూడా పూర్తిగా ఓపెన్‌లో ఉన్నాయని నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే వదులుగా ఉన్న విద్యుత్ లైన్లు, వంగిన విద్యుత్ స్తంభాలను వెంటనే సరిచేయాలని, లైన్ క్లియర్ (ాజ) తీసుకునే ముందు నిర్దేశిత అన్ని భద్రతా జాగ్రత్తలను పాటించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో వినియోగదారులకు ముందస్తు సమాచారం అందించి, సురక్షితమైన మరియు అంతరాయం లేని విద్యుత్ సేవలకు అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని తెలిపారు.

ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా, పారదర్శకమైన సేవలు మరియు నిర్ణీత కాలపరిమితిలో వినియోగదారుల సమస్యల పరిష్కారం అందించడంలో ౦+ూాణజూ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

# ప్రీమియం భూముల ఈ-వేలాలకు ప్రముఖ డెవలపర్లు, పెట్టుబడిదారుల విశేష స్పందన

హైదరాబాద్ ఆగస్టు 25 జన తెలంగాణ

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీణూా) ఆధ్వర్యంలో నియోపోలిస్, గోల్డెన్ మైల్, సరూర్‌నగర్ ప్రాంతాల్లో జరగనున్న ప్రీమియం భూముల ఈ-వేలాలకు సంబంధించి ప్రీ-బిడ్ సమావేశాన్ని ఆగస్టు 25, 2026న హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రముఖ డెవలపర్లు, రియల్ ఎస్టేట్ సంస్థలు, పెట్టుబడిదారులు, ఆసక్తి గల బిడ్డర్లు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ స్పందన ఈ భూములపై మార్కెట్‌లో ఉన్న బలమైన ఆసక్తిని ప్రతిబింబించింది.

సమావేశానికి ఎవీణూా జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, ూాూా; ఙూా ఏ. రవీందర్ రెడ్డి; సూపరింటెండింగ్ ఇంజనీర్ అప్పారావు; ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధన్మోహన్ సింగ్; డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవీందర్, కె. అభిలాష్; తహసీల్దార్ వై.టి. వెంకటేశ్వర్లు; డిప్యూటీ తహసీల్దార్ డి. శ్రీకాంత్ రెడ్డి; ఖూవీ+ భాగస్వామి అఖిలేష్ అవినాష్; ఖూవీ+ డైరెక్టర్ జీవన్ పండిట్‌తో పాటు ఎవీణూా, మీూజ, ఖూవీ+ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో ఎవీణూా అధికారులు భూముల వివరాలు, అభివృద్ధి పరిమితులు, వేలం నిబంధనలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు. మీూజ ప్రతినిధులు ఆన్‌లైన్ బిడ్డింగ్ ప్రక్రియను వివరించారు. నియోపోలిస్, గోల్డెన్ మైల్‌లోని ప్రధాన భూములతో పాటు మొత్తం భూముల వ్యూహాత్మక ప్రదేశం, అద్భుతమైన కనెక్టివిటీ, అధిక పెట్టుబడి అవకాశాలను అధికారులు వివరించారు.



షెడ్యూల్ ప్రకారం 4,356 చదరపు గజాల సరోరీర్‌నగర్ లేఅవుట్ ఈ-వేలం 07.09.2026న నిర్వహించనున్నారు. రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 05.09.2026గా ఉంది. అలాగే 4.59 ఎకరాల నియోపోలిస్ లేఅవుట్, 0.70 ఎకరాల గోల్డెన్ మైల్ లేఅవుట్ ఈ-వేలం 09.09.2026న జరగనుండగా, రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 06.09.2026గా నిర్ణయించారు. ప్రముఖ డెవలపర్లు, రియల్టర్లు, పెట్టుబడిదారులు, పరిశ్రమ వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా ఎవీణూా ప్రీమియం భూములకు ఉన్న బలమైన డిమాండ్ స్పష్టమవుతోంది. రానున్న ఈ-వేలాల్లో అత్యంత పోటీతత్వంతో కూడిన బిడ్డింగ్ జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

మరిన్ని వివరాల కోసం ఆసక్తి గల బిడ్డర్లు ఎవీణూా టోల్‌ఫ్రీ నంబర్: 7416835522ను సంప్రదించవచ్చు.

## కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే ట్రాఫిక్ విధానం పరిశీలన: జాయింట్ సీపీ డి. జోయల్ డేవిస్

హైదరాబాద్ ఆగస్టు 25 జన తెలంగాణ
కేబీఆర్ పార్క్ చుట్టూ అమలు చేస్తున్న వన్‌వే ట్రాఫిక్ విధానంలో వాహనాల రాకపోకలను హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి. జోయల్ డేవిస్, ఐ.పి.ఎస్. మంగళవారం నేరుగా పరిశీలించారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో ఆయన క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో ట్రాఫిక్-×× డీసీపీ కాజల్ సింగ్, ఐ.పి.ఎస్., జూబ్లీహిల్స్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కె. హరి ప్రసాద్ లతో కలిసి జాయింట్ సీపీ కీలక జంక్షన్లలో వాహనాల పురోగతిని, నూతన ట్రాఫిక్ విధానం వల్ల కలిగిన మార్పులను క్షుణ్ణంగా సమీక్షించారు. వర్షాల కారణంగా రోడ్లపై ట్రాఫిక్ స్తంభించకుండా, వాహనాల రాకపోకలకు ఎలాంటి అవరోధం కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడిన జాయింట్ సీపీ.. వర్ష ప్రభావం ఉన్నప్పటికీ సున్నితమైన ప్రదేశాల్లో నిరంతరం నిఘా ఉంచి, ట్రాఫిక్ సీరియల్ ఫ్లో సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు.

కేబీఆర్ పార్క్ చుట్టూ వాహనాల రద్దీని తగ్గించడానికి, కాలినడకన వెళ్లే ప్రయాణికుల భద్రతను పెంపొందించడానికి మరియు నిరంతర వాహన రాకపోకలను సుగమం చేయడానికి ఈ వన్‌వే విధానాన్ని రూపొందించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వర్షాల వేళ ప్రయాణికులు హెచ్చరికలతో వాహనాలు నడపాలని, నూతన ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ కోరినారు.

# మాదక ద్రవ్యాలు, నిషేధిత ఔషధాల విక్రయం:

**డ్రగ్ సరఫరాదారుడు, వినియోగదారుడు అరెస్ట్ రూ. 4,80,300 విలువైన మందులు, దగ్గు సిరప్‌లు స్వాధీనం**

హైదరాబాద్ ఆగస్టు 25 జన తెలంగాణ
వైద్యుల ధ్రువీకరణ (ప్రిస్క్రిప్షన్) లేకుండా అక్రమంగా సంపాదన కోసం మత్తునిచ్చే ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్లు దగ్గు సిరప్‌లను విక్రయిస్తున్న సరఫరాదారుడితో పాటు కొనుగోలు చేస్తున్న వినియోగదారుడిని కమీషనర్ టాస్క్ ఫోర్స్ (గోల్కొండ జోన్) పోలీసులు, ఎస్ఆర్ నగర్ పోలీసులతో కలిసి మంగళవారం అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి రూ. 4,80,300 విలువైన భారీ మందుల నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ సిటీ కమీషనర్ టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం:

నిందితుల వివరాలు:

1. పఠాన్ సలీమ్ (28): తండ్రి: దివంగత పఠాన్ సుభాని, వృత్తి: ఫార్మసీ అసిస్టెంట్, నివాసం: పీజేఆర్ కమ్యూనిటీ హాల్ వద్ద, వెంకటగిరి, యూసుఫ్‌గూడ, హైదరాబాద్ (సరఫరాదారుడు).
2. ప్రశాంత్ రెడ్డి (19): తండ్రి: ఎన్. కర్ణాకర్ రెడ్డి, వృత్తి: నిరుద్యోగి, నివాసం: స్వామి థియేటర్ రోడ్ ఎదురుగా, సనత్‌నగర్, హైదరాబాద్ (వినియోగదారుడు).

స్వాధీనం చేసుకున్న సొత్తు:

1. టెర్మిన్ (౧వతీఎఱఅ) ఇంజెక్షన్లు: 12 సీసాలు
2. టాపెంటాడోల్ (ఖజూవత్ఞుఽశీశ్రీ – ఖజూఖఓశీశ్రీవ) 100 ఎస్త మాత్రలు: 10,000 (100 బాక్సులు)
3. సెన్‌కాఫ్ (ూవఅఎశీట) దగ్గు సిరప్: 450 సీసాలు (100 ఎశ్రీ)
4. ఆల్‌కాఫ్ డిఎక్స్ (ూశ్రీఎశీట ణ\u0c36) దగ్గు సిరప్: 06 సీసాలు (100 ఎశ్రీ)
5. వన్‌ప్లస్ నార్డ్ 5 మొబైల్ ఫోన్

(మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ. 4,80,300/-)

**కేసు వివరాలు:**

యూసుఫ్‌గూడ ప్రాంతానికి చెందిన పఠాన్ సలీమ్ సనత్‌నగర్‌లోని వినాయక కన్‌స్ట్రక్షన్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న "స్మార్ట్ ఛాయిస్ హెల్త్ ఫార్మసీ" లో తన అన్న పఠాన్ షరీఫ్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. అన్న లేని సమయంలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా టెర్మిన్ ఇంజెక్షన్లు, టాపెంటాడోల్ 100 ఎంజి టాబ్లెట్లు, దగ్గు సిరప్‌లను అధిక ధరలకు విక్రయించేవాడు. అక్రమంగా డబ్బులు సంపాదించడానికి తన అన్న ఫార్మసీ రబ్బర్ స్టాంపులను ఉపయోగించి వీటిని బ్లాక్ మార్కెట్లో విక్రయించడానికి పథకం పన్నాడు. ఇందుకు గాను అదే భవనంలో ఒక గదిని అద్దెకు తీసుకుని నిల్వలు ఉంచాడు. తరచుగా తన వద్ద నుండి మత్తు కోసం వీటిని కొనుగోలు చేసే ప్రశాంత్ రెడ్డి సాయంతో విక్రయాలు సాగించేవాడు.

ఎప్పటిలాగే ప్రశాంత్ రెడ్డి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు కొనుగోలు చేయడానికి సలీమ్ వద్దకు రాగా, విశ్వసనీయ సమాచారం అందుకున్న గోల్కొండ టాస్క్ ఫోర్స్ మరియు ఎస్ఆర్ నగర్ పోలీసులు మెరుపు దాడి చేసి ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల నుంచి భారీగా మందులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం ఖైరతాబాద్ జోన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించారు.

ఈ ఆపరేషన్ గోల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం. మహేష్ పర్యవేక్షణలో, ఎస్సై కె. వెంకటరమణ మరియు గోల్కొండ టాస్క్ ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని కలిసిన బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్,



హైదరాబాద్ ఆగస్టు 25 జన తెలంగాణ
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ.

ఇటీవల బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ మహిళల డబుల్స్‌లో కాంస్య పతకం (దీతీశీఅఓవ వీవఖుశ్రీ) సాధించిన గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ.

ఇద్దరు ప్లేయర్లను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం ఆగస్ట్ 26, 2026

# లక్ష మంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో రేవంత్ రెడ్డి చెలగాటం:

**మాజీ మంత్రి హరీశ్ రావు**

**హైదరాబాద్ ఆగస్టు 25 జన తెలంగాణ**

సెప్టెంబర్ 7లోగా జీవో రద్దు చేయకపోతే లక్ష మందితో సెక్రటేరియట్ ముట్టడి.
విద్యార్థులపై పోలీసుల నిర్బంధం దుర్మార్గం.. ఇది +వఅ-గ సత్తా చూపే సమయం.
స్కిల్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే కుట్ర.
భూములపై కన్నేసి వేలకోట్ల పాలిటెక్నిక్ ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి అప్పులు తెచ్చేందుకు భారీ కుట్ర జరుగుతోంది..
లికమిటీల పేరుతో డ్రామాలు వద్దు.. వెంటనే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు
మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు బీఆర్ఎస్ పక్షాన సంపూర్ణ మద్దతు.
జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాసబ్ ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు సంఘీభావం తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం కళాశాల వద్దకు చేరుకున్న ఆయన, ఒక ప్రజాప్రతినిధిగానే కాకుండా అదే పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిగా విద్యార్థులకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలన చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా మారింది.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను తీసుకెళ్లి ఐటీఐలతో కలుపుతామంటూ స్కిల్ యూనివర్సిటీకి అప్పగించాలని చూస్తున్నారు.

అసలు స్కిల్ యూనివర్సిటీ అనేది పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పద్ధతిలో నడిచే ఒక ప్రైవేటు సంస్థ. దానికి కేవలం మూడేళ్లు మాత్రమే ప్రభుత్వం మద్దతు ఇస్తుంది, ఆ తర్వాత పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతుందని ఆ యూనివర్సిటీ చట్టంలోనే స్పష్టంగా పొందుపరిచారు.
రాష్ట్రంలో 113 పాలిటెక్నిక్ కళాశాలలు ఉంటే, అందులో 59 ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారు. దీని వల్ల లక్ష మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతోంది.
రేవంత్ రెడ్డికి పిల్లల భవిష్యత్తు కన్నా పాలిటెక్నిక్ ఆస్తుల మీదే కన్ను పడింది. సుమారు వేల కోట్లు విలువ కలిగిన ఆ ప్రభుత్వ భవనాలు, భూములను బ్యాంకుల్లో కుదవపెట్టి అప్పులు తేవడానికే ఈ కుట్రలు చేస్తున్నారన్నారు

సూర్యుడి చుట్టూ భూమి తిరిగినట్లు, రేవంత్ రెడ్డి కేవలం భూముల చుట్టే తిరుగుతున్నాడు.
పాలిటెక్నిక్ విద్యార్థులు అంటే కేవలం బ్లూ కాలర్ జాబ్స్ చేసేవాళ్లు కాదు, వైట్ కాలర్ జాబ్స్ కూడా చేసే సత్తా ఉన్నవాళ్లు. అని వెల్లడించారు
నేను ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు డిప్లొమా చేసిన వాళు ఏఈ లుగా పనిచేశారు. రాష్ట్రంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, వాటర్ వర్క్స్ ఇంజనీర్లలో సగం మంది మన పాలిటెక్నిక్ విద్యార్థులే.
ప్రస్తుతం విద్యార్థులు రూ.15 వేలు ఫీజు కడితే పాలిటెక్నిక్ విద్య పూర్తవుతుంది. ఆ తర్వాత నేరుగా ల్యాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ చదువుకుంటారు. ఇప్పుడు స్కిల్ యూనివర్సిటీలో కలిపితే ఆ ల్యాటరల్ ఎంట్రీ అవకాశాన్ని కోల్పోతారనీ అన్నారు
ప్రభుత్వ కళాశాలల్లో చదవాల్సిన పిల్లలు ప్రైవేటులోకి ఎందుకు పోవాలి? రేపు స్కిల్ యూనివర్సిటీలోకి వెళ్తే ఫీజులు పెరగవని గ్యారెంటీ ఏంటి?
ఫీజు రియంబర్స్మెంట్ వస్తుందా? మూడు సంవత్సరాల తర్వాత మీరే వ్యాపారాలు చేసి కళాశాలలు నడుపుకోండని చట్టంలో చెబుతున్నప్పుడు భవిష్యత్తుకు భరోసా ఎక్కడుంటుంది?
ఇది ఒక కళాశాల పోరాటం కాదు, లక్ష మంది విద్యార్థుల పోరాటం. ఢిల్లీలో నీట్ పరీక్షపై జెన్-జీ తరహా ఉద్యమిస్తే ఏకంగా కేంద్ర మంత్రే రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందనీ తెలిపారు
ఆ చిచ్చు రేపు తెలంగాణలో కూడా రగులుతుంది. గత 20 రోజులుగా జీవో 97 రద్దు చేయాలని పోరాడుతున్న విద్యార్థుల దీక్షకు నా సెల్యూట్. అని పేర్కొన్నారు
విద్యార్థులపై పోలీసుల ప్రవర్తన అత్యంత దుర్మార్గంగా ఉంది. మహబూబాబాద్‌లో నిరసన తెలుపుతున్న ఒక విద్యార్థి గొంతును ఓ సీఐ పట్టి పిసికాడు.
పాలిటెక్నిక్ విద్యార్థులేమైనా టెర్రరిస్టులా? సూర్యాపేటలో ఒక విద్యార్థిని అరెస్ట్ చేస్తే అమ్మాయిలంతా వెళ్లి పోలీసులను చుట్టుముట్టి విడిపించుకొచ్చారు.
జెన్-జీ అంటే కేవలం రీల్స్, వీడియోలు చేసుకునే వారు కాదు, అవసరమైతే రోడ్డెక్కి భవిష్యత్తును కాపాడుకునే పోరాట యోధులు అని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు
లక్షమంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఒకటై కదిలితే ముఖ్యమంత్రి సెక్రటేరియట్‌లో అడుగు పెట్టగలరా..
సెప్టెంబర్ 7వ తేదీన అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యేలోపు జీవో 97ను రద్దు చేయాలి. లేదంటే లక్ష మంది విద్యార్థులకు అండగా, పూర్వ విద్యార్థిగా బీఆర్ఎస్ పక్షాన నేను ముందుండి పోరాడుతాం. అని వెల్లడించారు
అవసరమైతే అందరినీ కలుపుకుని సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం.

రేవంత్ రెడ్డి కమిటీల పేరుతో డ్రామాలు ఆపాలి. ఇది పోరాడుతున్న విద్యార్థులపై నీళ్లు చల్లి, ఉద్యమాన్ని నీరుగార్చే దొంగ కమిటీ. పాలిటెక్నిక్ విద్యను ప్రభుత్వం ఆధీనంలోనే ఉంచి నడపాలి.
భూములు అమ్ముకోవడానికి, కుదవపెట్టడానికి ఉర్దూ యూనివర్సిటీలో 50 ఎకరాలు, హెచ్‌సీయూలో 400 ఎకరాలు, అగ్రికల్చర్ యూనివర్సిటీలో 200 ఎకరాలు గుంజుకున్నావనీ మండిపడ్డారు
టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, హౌసింగ్ బోర్డు ఆస్తులు సరిపోలేదా రేవంత్ రెడ్డి? ఇప్పుడు పాలిటెక్నిక్ ఆస్తులు కావాలా?
ఢిల్లీలో, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాగే పాలిటెక్నిక్ కళాశాలలను యూనివర్సిటీల్లో కలపాలని చూసి ఫెయిల్ అయ్యారు, తిరిగి ఉపసంహరించుకున్నారు. ఇక్కడ కూడా తక్షణమే జీవోను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు
అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కింద మూడు రూపాయలు ఇవ్వడం చేతకాని రేవంత్ రెడ్డి, రేపు ప్రైవేటు యూనివర్సిటీలో రక్షణ కల్పిస్తాడంటే నమ్మకం ఏంటి.. అని తెలిపారు
ఈ ప్రభుత్వంలో ఒక మంత్రి మాట్లాడుతూ.. రేపు మా ప్రభుత్వం వస్తుందో లేదో, నేనే మళ్లీ గెలుస్తానో లేదో గ్యారెంటీ లేదు అని స్వయంగా అన్నారు. ఏ మంత్రి ఏం మాట్లాడుతున్నాడో, ఎవరికి ఏ నోటీసులు వస్తాయో, అసలు ఈ గవర్నమెంట్ ఎన్ని రోజులు ఉంటుందో వాళ్లకే నమ్మకం లేదు. ఇక పీపీపీ యూనివర్సిటీ కింద విద్యార్థుల భవిష్యత్తుకు వీళ్లేం గ్యారెంటీ ఇస్తారు..
ఈ నిరుద్యోగులు, విద్యార్థులు ప్రభుత్వానికి శత్రువులు కాదు. విద్యార్థులారా.. మీ హక్కుల కోసం బహిరంగంగా పోరాడండి. జెన్-జీ సత్తా ఏమిటో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలిసొచ్చేలా చేయండి, మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందనీ పేర్కొన్నారు
నేను, కేటీఆర్ విదేశాలకు వెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తుందంటూ సీఎం రేవంత్ రెడ్డి కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు. ఆయన తలకాయ్ ఉండి మాట్లాడుతున్నారో, లేక అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు.
నేను గానీ, కేటీఆర్ గానీ కేవలం ఎమ్మెల్యేలం మాత్రమే. ఒక ఎమ్మెల్యే విదేశాలకు వెళ్లడానికి కేంద్రానికి ఎలాంటి దరఖాస్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు
కేవలం ముఖ్యమంత్రి లేదా కేంద్ర మంత్రుల హోదాలో విదేశాలకు వెళ్లినప్పుడు మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలి. ఈ కనీస విషయం కూడా తెలియకుండా పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆగం చేయొద్దని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం. అన్నారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చందర్ రావు నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి నేతల సంఘీభావం

### హైదరాబాదులో చేపట్టిన నిరాహార దీక్ష కు తరలి వెళ్లి, దీక్షలో పాల్గొన్న బిజెపి నేతలు, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం..



**కరీంనగర్ ఆగస్టు 25 జన తెలంగాణ**

ఫీజుల బకాయి, బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో మంగళవారం రోజున జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు రాష్ట్ర అధ్యక్షులను కలిశారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన నిరాహార దీక్షకు జిల్లా తరఫున ఘనంగా సంఘీభావం ప్రకటిస్తూ, ఆయనను నేరుగా కలిసి తమ మద్దతును తెలియజేసి నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విషయంలో మొండివైఖరి వీడి, తక్షణం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ను ఆగం చేసి చెలగాటమాడుతామంటే బిజెపి చూస్తూ ఊరుకోదని , విద్యార్థులకు అండగా నిలిచి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నేతృత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును కలిసిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తో పాటుగా పాటు , మాజీ అధ్యక్షులు గంగాడి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డి
పుప్పాల రఘు , బారి జితేందర్, నరసింహ రాజు, గుంజెటి శివ,విమల్ జి. రమేష్ రాహుల్ ,పి. రమేష్ ,గుర్రం వెంకటేష్, మనోహర్, ఆడిచెర్ల రాజు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెడ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంగా నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ , కిసాన్ మోర్చా అధ్యక్షుడు మోతే గంగారెడ్డి,
మండల అధ్యక్షులు నికేష్ రవీందర్, పరశురామ్ నరేష్
తిరుపతి రాజు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి లు ఉన్నారు.

## లంబాడీ ఐక్యవేదికలో నూతన బాధ్యత

లంబాడీ ఐక్యవేదికలో (లైవ్) నూతనంగా ఖమ్మం--కొత్తగూడెం--మహబూబాబాద్ జోనల్ మీడియా సెక్రటరీగా నన్ను నియమించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు.
సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా, లంబాడీ సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ నా బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తాను.
నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన లంబాడీ ఐక్యవేదిక నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు.
జై సేవాలాల్! జై లంబాడీ!

## బిజ్వార్ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం..

మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో మంగళవారం నాల్గవ వార్డులో సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ వర్క్ ఇన్స్పెక్టర్ మారుతి తో పాటు ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి,వార్డు సభ్యులు గుడిసె రాజు, నేడుగోమ్ రాఘవేందర్,మల్లయోల్ల వెంకటేష్ గౌడ్ బిజెపి నాయకులు ఆంజనేయులు గౌడ్, కుక్కలి వెంకటప్ప,వాకిటి పత్తి ఆంజనేయులు,సి. రమేష్,గుంతలి కురుమప్ప,తులసిదాస్, గుయ్యలి గోపాల్ రెడ్డి, ధర్మిన్ నవీన్,లొట్టి చిన్న రాజు తో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు అంజయ్య ఆచారి, నాయకులు సుధాకర్ రెడ్డి,లొట్టి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ఒక బాధ్యత కావాలి:

### పర్యావరణ ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రతిరోజూ మొక్కలు నాటుతూ ప్రకృతి ప్రేమికుడిగా గుర్తింపు పొందిన విశ్వామిత్ర చౌహాన్ తన మొక్కలు నాటే యజ్ఞాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు.
తన ప్రతిష్టాత్మక వాక్ ఫర్ ట్రీస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం – 2026 కార్యక్రమానికి మద్దతుగా మంగళవారం 1545 వ మొక్కను కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయపు పరిపాలన అధికారిణి పద్మజ తో కలిసి ఆ కార్యాలయపు ఆవరణంలో పింక్ పనస మొక్కను నాటారు
ఈ సందర్భంగా విశ్వామిత్ర చౌహాన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ
ప్రభుత్వం 18 కోట్ల మొక్కల లక్ష్యంతో ముందుకు సాగుతుందని మన బాధ్యతగా ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటాలని మనం నాటే ఒక మొక్క రేపటి తరానికి ప్రాణవాయువును అందించే కల్పతరువు కావాలని పచ్చని తెలంగాణగా మార్చాలంటే విద్యార్థుల పాత్రే కీలకమని విద్యార్థులు తలుచుకుంటే హరిత ఉద్యమం సృష్టించవచ్చని అన్నారు
ప్రతిరోజూ మొక్కలు నాటుతూ తన యజ్ఞాన్ని ముందుకు నడుపుతున్న విశ్వామిత్ర చౌహాన్ ను ఖీణా కార్యాలయ అధికారులు అభినందించారు ఆయన చేస్తున్న ఈ నిరంతర కృషి నేటి యువతకు విద్యార్థులకు ఆదర్శప్రాయమని కొనియాడారు
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నగరపాలక సంస్థ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్ అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 27 మహాధర్నాను విజయవంతం చేయాలి

### ఉద్యోగులంతా పెద్ద ఎత్తున తరలిరావాలి: టీజీఓ అసోసియేషన్ పిలుపు

**హైదరాబాద్ ఆగస్టు 25 జన తెలంగాణ**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాకు ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీఓ) అసోసియేషన్ పిలుపునిచ్చింది.
టీజీఓ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పిలుపు మేరకు మహాధర్నాలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టీజీఓ అసోసియేషన్ జలమండలి యూనిట్ ప్రధాన కార్యదర్శి చంద్రజ్యోతి కోరారు.
ఉద్యోగుల సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు ఈ మహాధర్నా కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులంతా సంఘటితంగా పాల్గొని ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్య గళాన్ని వినిపించాలని విజ్ఞప్తి చేశారు.
మన హాజరు మన ఐక్యతకు నిదర్శనం... మన ఐక్యతే మన హక్కుల సాధనకు బలం అనే స్ఫూర్తితో జలమండలి యూనిట్ పరిధిలోని సభ్యులు, ఉద్యోగులందరూ ఆగస్టు 27న జరిగే మహాధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలని జి.ఎస్. చంద్రజ్యోతి కోరారు.

## ఆగస్టు 27 మహాధర్నాను విజయవంతం చేయాలి



ఉద్యోగులంతా పెద్ద ఎత్తున తరలిరావాలి: టీజీఓ అసోసియేషన్ పిలుపు
ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాకు ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీఓ) అసోసియేషన్ పిలుపునిచ్చింది. టీజీఓ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పిలుపు మేరకు మహాధర్నాలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టీజీఓ అసోసియేషన్ జలమండలి యూనిట్ ప్రధాన కార్యదర్శి చంద్రజ్యోతి కోరారు. ఉద్యోగుల సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు ఈ మహాధర్నా కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులంతా సంఘటితంగా పాల్గొని ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్య గళాన్ని వినిపించాలని విజ్ఞప్తి చేశారు.
మన హాజరు మన ఐక్యతకు నిదర్శనం... మన ఐక్యతే మన హక్కుల సాధనకు బలం అనే స్ఫూర్తితో జలమండలి యూనిట్ పరిధిలోని సభ్యులు, ఉద్యోగులందరూ ఆగస్టు 27న జరిగే మహాధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలని జి.ఎస్. చంద్రజ్యోతి కోరారు.

## మింట్ కాంపౌండ్‌లో పవర్ ఎగ్జిబిషన్--2026 విజయానికి కృషి చేసిన ఉద్యోగులకు సన్మానం



**హైదరాబాద్, ఆగస్టు 25, జన తెలంగాణ**

హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా ఆగస్టు 22, 23, 24 తేదీలలో టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ ఎగ్జిబిషన్--2026 ఘన విజయాన్ని సాధించింది. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రదర్శనకు విద్యార్థులు, యువత, విద్యుత్ రంగ నిపుణులు, ప్రజలు విశేషంగా హాజరై విద్యుత్ రంగ అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలపై అవగాహన పొందారు.
పవర్ ఎగ్జిబిషన్--2026 విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, ఇంజినీర్లు, ఉద్యోగులు మరియు సిబ్బందిని నేడు హైదరాబాద్ మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సంస్థ ఛైర్మన్ ఽ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.
ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వహణలో భాగస్వాములైన ఉద్యోగులకు జ్ఞాపికలను అందజేశారు. ప్రదర్శన ఏర్పాట్లు, సందర్శకుల మార్గదర్శనం, సాంకేతిక స్టాల్స్ నిర్వహణ, భద్రతా చర్యలు, సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు విద్యుత్ రంగంపై అవగాహన కల్పించడం వంటి అంశాల్లో ఉద్యోగులు అంకితభావంతో పనిచేసినందుకు సిఎండి ప్రత్యేకంగా ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఽ ఐటీ) వి. శివాజీ, డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నరసింహులు, డైరెక్టర్ (కమర్షియల్) చక్రపాణి, డైరెక్టర్ (ఫైనాన్స్) కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగాలకు ఏజెన్సీ ధ్రువపత్రాలు జారీ చేయాలి : ఎల్ హెచ్ పి ఎస్

పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే గిరిజన అభ్యర్థులకు ఏజెన్సీ ధ్రువపత్రాలు జారీ చేసేలా జిల్లా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.
ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఏజెన్సీలోని ఉద్యోగాలను 100 శాతం స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని వారు కోరారు. పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రమేష్ నాయక్ బానోత్, జిల్లా అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ భూక్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గూగులోతు మోహన్ నాయక్, నరేష్ నాయక్, మలోత్ బాలు నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు జబ్బర్లాల్, జంపన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# లాభాల్లో ముగిసిన సూచీలు..
# 24,300 ఎగువకు నిఫ్టీ



దేశీయ మార్కెట్ సూచీలు మంగళవారం . అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, చమురు ధరలు అధిక స్థాయి వద్ద స్థిరంగా కొనసాగుతున్నప్పటికీ.. సూచీలు లాభాల బాట పట్టాయి. పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, హెల్త్‌కేర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో సోమవారం సెషన్ నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు నేడు లాభాల్లో ముగిశాయి.




| సెన్సెక్స్ | నిఫ్టీ |
|---|---|
| 77,656.09 | 24,334.55 |
| +286.98 (+0.37%) | +115.50 (+0.48%) |

| | | |
|---|---|---|
| రూపాయి / డాలర్ మారకం విలువ | 95.40 | |
| బ్రెంట్ క్రూడ్ ధర (ప్రతి బ్యారెల్) | $89.52 | డాలర్లు |
| బంగారం ధర (ప్రతి ఔన్స్) | $4,634.43 | డాలర్లు |

## సెన్సెక్స్ 30లో..

**లాభాల్లో ముగిసిన ప్రధాన షేర్లు:**

- రిలయన్స్ ఇండస్ట్రీస్
- టాటా స్టీల్
- ఐటీసీ
- ఎల్ అండ్ టీ
- ఇన్ఫోసిస్
- టీసీఎస్
- కోటక్ మహీంద్రా బ్యాంక్

(మరిన్ని...)

**నష్టాల్లో ముగిసిన షేర్లు:**

- ఎయిర్‌టెల్
- హెచ్‌సీఎల్
- పవర్ గ్రిడ్
- బజాజ్ ఫిన్‌సర్వ్
- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
- హిందూస్థాన్ యూనిలీవర్

(తప్ప...)

## మార్కెట్ విశ్లేషణ:

అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 89.52 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్స్ ధర 4,634.43 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయ మార్కెట్‌లో పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, హెల్త్‌కేర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది.



# 73 బి.డా.
## నిధులొచ్చాయ్



రూపాయి విలువ క్షీణతను నివారించేందుకు, విదేశీ కరెన్సీ ముఖ్యంగా డాలర్లను ఆకర్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) జూన్ 8న ప్రారంభించిన ఫారెక్స్ స్వాప్ సదుపాయం కింద ఈనెల 21 వరకు 73 బిలియన్ డాలర్ల నిధులు వచ్చాయి. ఇందులో ఎఫ్‌సీఎన్‌ఆర్ (బి) డిపాజిట్లే 65.40 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ప్రవాసులు, విదేశీ డిపాజిటర్లు భారీగా ఆసక్తి చూపడమే ఇందుకు కారణమని ఆర్థిక శాఖ తెలిపింది. ఈనెల 31తో ఈ పథకం ముగియనుంది. పథకం ముగిసేలోపు 80 బిలియన్ డాలర్ల వరకు విదేశీ కరెన్సీ రావచ్చని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అంచనా వేశారు.

# దూసుకెళ్లిన లలితా
## జువెలరీ షేర్లు



**లలితా జువెలరీ మార్ట్ షేరు, ఇష్యూ ధర రూ.201తో పోలిస్తే బీఎస్‌ఈలో 31.99% లాభంతో రూ.265.30 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 36.46% దూసుకెళ్లి రూ.274.30 వద్ద గరిష్ఠాన్ని నమోదుచేసింది. చివరకు 23.58% పెరిగి రూ.248.40 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.13,903.19 కోట్లుగా నమోదైంది.**

# భారత్,అమెరికా రక్షణ ఒప్పందాలు
# మరింత బలోపేతం

## టీఎల్ఎంఏఎల్‌ను సందర్శించిన అమెరికా రాయబారి సెర్గియో గోర్

భారత్, అమెరికా దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ, పారిశ్రామిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్) ప్లాంటును ఆయన సందర్శించారు. భారత వైమానిక దళానికి అవసరమైన సుమారు 80 మధ్య శ్రేణి ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంటీఏ) కొనుగోలుకు సంబంధించిన రూ. వేల కోట్ల టెండర్ రేసులో లాక్‌హీడ్ మార్టిన్ నిలిచిన నేపథ్యంలో, ఈ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్లాంట్‌లో తయారవుతున్న సీ-130జ్జట సూపర్ హెర్క్యులస్ విమాన తోక భాగాల (ఎంపైనేజ్) ఉత్పత్తి విభాగాన్ని గోర్ పరిశీలించి, మాట్లాడారు. అమెరికా, భారత్ రక్షణ దళాలు ఉపయోగిస్తున్న సీ-130జే విమాన కీలక నిర్మాణ భాగాలను భారతీయ ఇంజినీర్లు, కార్మికులు ఇక్కడే తయారు చేయడం.. రెండు దేశాల రక్షణ సహకారానికి బలమైన నిదర్శనమని ప్రశంసించారు. ‘ఈ భాగస్వామ్యం అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో



కూడిన ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది. సురక్షితమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం రెండు దేశాల భాగస్వామ్యం ఎంతో కీలకమ’ని అన్నారు.

### 2010లో ప్రారంభం

టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏసీఎల్), లాక్‌హీడ్ మార్టిన్ సంయుక్త భాగస్వామ్య సంస్థ 2010లో ప్రారంభమైంది. అమెరికాలో తయారయ్యే సీ-130జే విమానాలకు తోగ భాగాలను ఈ సంస్థ సరఫరా చేస్తోంది. ప్రస్తుతం భారత వైమానిక దళం వద్ద సీ-130జే రవాణా విమానాలు 12 అందుబాటులో ఉన్నాయి. భారత వైమానిక దళం పాత రవాణా విమానాల స్థానంలో దాదాపు 80 కొత్త ఎంటీఏలను కొనుగోలు చేయనుంది. ఈ కాంట్రాక్టు కోసం లాక్‌హీడ్ మార్టిన్‌కు చెందిన సీ-130జ్జటతో పాటు, బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ సి-390 మిలీనియం, ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్‌కు చెందిన ఎ-400ఎమ్ విమానాలు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. ఈ భారీ ఆర్డర్ దక్కించుకునేందుకు తాము సన్నద్ధంగా ఉన్నామని, ఉత్పత్తిని వేగంగా పెంచేందుకు హైదరాబాద్ ప్లాంట్ అనుకూలంగా ఉందని టాటా-లాక్‌హీడ్ సంస్థలు పేర్కొన్నాయి.

### త్వరలోనే ఎంఆర్ఓ సేవలు

విమానాల మరమ్మతు, నిర్వహణ సేవలకు సంబంధించిన (ఎంఆర్ఓ) కేంద్రాన్ని డిసెంబరు నాటికి అందుబాటులోకి తెస్తామని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏసీఎల్) సీఈఓ, ఎండీ సుకరన్ సింగ్ వెల్లడించారు. 2027 ఏప్రిల్ నాటికి సర్వీసింగ్ కోసం తొలి విమానం ఈ కేంద్రానికి వస్తుందని వివరించారు. లాక్‌హీడ్ మార్టిన్ ఎయిర్ మొబిలిటీ అండ్ మారిటైమ్ మిషన్స్ వైస్ ప్రెసిడెంట్ త్రిష్ పేగన్ మాట్లాడుతూ.. మార్కెట్లోకి కొత్తగా వచ్చినవారు తమ సాంకేతికతకు నకళ్లు తయారు చేయాలని చూస్తున్నారని.. దశాబ్దాల కాలంగా తాము సాధించిన ఫలితాలు, నైపుణ్యం తమ సొంతం అని వ్యాఖ్యానించారు.




## పే స్లిప్‌లు లేకుండా వ్యక్తిగత రుణం పొందే మార్గాలివే..

వ్యక్తిగత రుణాన్ని పొందడానికి మంచి క్రెడిట్ హిస్టరీ, మెరుగైన క్రెడిట్ స్కోరు, ఆదాయ రుజువు, పాన్ కార్డు, పే స్లిప్‌లను అందించాల్సి ఉంటుంది. రుణాన్ని తిరిగి చెల్లించగలరని రుణ సంస్థకు హామీ ఇవ్వడానికి ఇవన్నీ తప్పనిసరి. కానీ, రుణ సంస్థలు ఇప్పుడు ప్రత్యామ్నాయ క్రెడిట్ సాధనాలను ఉపయోగిస్తున్నాయి. దీనివల్ల అసంఘటిత ఆదాయ మార్గాలు ఉన్న లేదా స్వయం ఉపాధి పొందుతున్న దరఖాస్తుదారులు కూడా రుణం పొందొచ్చు. మీరు రుణం పొందడానికి పే స్లిప్ లేకపోయినా చెల్లింపులు చేసే సామర్థ్యానికి సంబంధించిన విశ్వసనీయమైన రుజువును సమర్పించడమే ఇక్కడ కీలకం.

**మారుతున్న ఆర్జన తీరు**

ప్రస్తుతం వ్యక్తిగత రుణం పొందేవారికి ఉద్యోగం ద్వారానే ఆదాయం ఉండాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆధునిక కార్యకలాపాలు వేగంగా మారుతున్నాయి. ఫ్రీలాన్సర్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు, గిగ్ వర్కర్లు గణనీయమైన ఆదాయాన్ని సంపాదిస్తున్నారు. బ్యాంకులు సాధారణంగా అడిగే ఆదాయానికి సంబంధించిన పే స్లిప్ వీరి వద్ద ఉండదు. ఇది మీ విషయంలో కూడా వర్తిస్తే, మీ లోన్ దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని ఆందోళన చెందక్కర్లేదు. మీకు మంచి క్రెడిట్ స్కోరు, బలమైన చెల్లింపుల చరిత్ర లేదా ఇతర ఆమోదయోగ్యమైన ఆదాయ రుజువులు ఉంటే వ్యక్తిగత రుణం పొందొచ్చు.

**ఐటీఆర్**

మీరు పే స్లిప్ చూపించలేకపోతే, మీరు ఆదాయం సంపాదిస్తున్నారని నిరూపించే మరేదైనా రుజువును రుణ సంస్థకు చూపించాలి. ఇందుకు ఆదాయపు పన్ను రిటర్న్లు (ఐటీఆర్) ప్రత్యామ్నాయం. గత రెండు సంవత్సరాల మీ ఐటీఆర్ పత్రాలను సమర్పించడం ఆదాయానికి పక్కా రుజువుగా పనిచేస్తుంది. స్వయం ఉపాధి నిపుణుల కోసం చార్టర్డ్ అకౌంటెంట్ ధ్రువీకరించిన ఆదాయ నివేదిక గణన కూడా చెల్లుబాటు అయ్యే రుజువుగా ఉపయోగపడుతుంది.

**క్రెడిట్ స్కోరు**

మీకుండే క్రెడిట్ స్కోరే మీ ఆర్థిక ప్రతిష్ఠ. పేస్లిప్‌లు లేనప్పుడు, బ్యాంకు నిర్ణయం తీసుకోవడంలో మీ సిబిల్ స్కోరు ప్రాథమిక అంశంగా మారుతుంది. 750 కంటే ఎక్కువ ఉన్న సిబిల్ స్కోరు, పే స్లిప్ లేకుండా రుణం పొందే మీ అవకాశాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది. అధిక సిబిల్ స్కోర్ కలిగి ఉండడం మీరు క్రమశిక్షణతో క్రెడిట్‌ను వినియోగిస్తున్నారని, మీ బకాయిలన్నింటినీ సకాలంలో చెల్లిస్తున్నారని అర్థం. కాబట్టి, బ్యాంకులు పే స్లిప్ లేకపోవడాన్ని అంతగా పట్టించుకోకుండా ఉండడానికి మీ క్రెడిట్ నివేదికలో డిఫాల్ట్ లేదా ఆలస్య చెల్లింపులు లేకుండా చూసుకోండి.

**బ్యాంకు స్టేట్‌మెంట్లు**

వ్యక్తిగత రుణం ఇచ్చేటప్పుడు బ్యాంకులు మీకు సంబంధించిన గత 6-12 నెలల బ్యాంకు స్టేట్‌మెంట్లను కూడా క్షుణ్ణంగా పరిశీలించొచ్చు. ఇందుకుగానూ రుణసంస్థలు మీ బ్యాంకు ఖాతాలో సగటు నెలవారీ నిల్వలను పరిగణనలోకి తీసుకుంటాయి.

మీరు వ్యాపారం చేస్తున్నట్లయితే, అది కనీసం 3 ఏళ్లుగా కార్యకలాపాలు నిర్వహిస్తోందనడానికి రుజువుగా జీఎస్టీ, రిజిస్ట్రేషన్ లేదా షాప్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సర్టిఫికెట్‌ను చూపించవచ్చు.

# విజయ్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా: యశ్



తమిళనాడు సీఎం విజయ్‌పై నటుడు యశ్ ప్రశంసలు కురిపించారు. ఆయన క్రమశిక్షణను కొనియాడారు. యశ్ ప్రధానపాత్రలో నటించిన 'టాక్సిక్' ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చెన్నైలో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యశ్ మాట్లాడారు."విజయ్ నుంచి చాలా నేర్చుకున్నా. ఆయన కమిట్‌మెంట్, ప్రజల నుంచి సొంతం చేసుకున్న ప్రేమ చూసి ఎప్పుడూ ఆశ్చర్యపోతుంటా. ఏ రంగంలో ఉన్నా ప్రజలు ఎప్పుడూ ఆయన్ని అభిమానిస్తూనే ఉంటారు. ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రిని చేశారు. ఆయన కూడా అంతే అంకితభావంతో పాలిస్తున్నారు. సినిమాల్లోనే కాకుండా పాలిటిక్స్‌లోనూ ఆయన ఓ కొత్త ట్రెండ్ సెట్ చేశారు. ఆయన పాలనలో రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందన్న నమ్మకం ఉంది" అని యశ్ అన్నారు.ఇక తమిళ ప్రజలు తనపై చూపే ప్రేమకు రుణపడి ఉంటానని యశ్ అన్నారు.'కేజీఎఫ్' రిలీజ్ సమయంలో తాను భయపడ్డానని.. కానీ, మంచి విజయాన్ని అందించారని తెలిపారు. కథ బాగుంటే భాషతో సంబంధంలేకుండా తమిళ ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. 'జననాయగన్' లీక్ అయినప్పుడు నిర్మాత ఎంతో బాధపడ్డారని.. తమిళ ప్రజలు ఆ సినిమాను ఆదరించి ఆయనకు మద్దతుగా నిలిచారని తెలిపారు.

# అప్పుడే నాలోని చిత్రకారిణిని మేల్కొలుపుతా

వైవిధ్యభరితమైన కథలకు చిరునామాగా నిలుస్తూ.. నటనా ప్రాధాన్యమున్న పాత్రలతో మెప్పిస్తూ వరుస విజయాలతో జోరు చూపిస్తోంది నటి సాయిపల్లవి. అయితే ఆమెలో సహజ నటితో పాటు ఓ అద్భుతమైన చిత్రకారిణి కూడా ఉందంట. కానీ, తనలోని ఆ మరో కళని నైట్ షూట్స్‌లోనే చూసే అవకాశముందని చెబుతోంది. దీనికి వెనకున్న ఆసక్తికర విషయాన్ని తను ఇటీవల పంచుకుంది."నాకు రాత్రిపూట చిత్రీకరణలు సవాల్‌గా అనిపిస్తాయి. ఎందుకంటే నేను నిద్రకి ఆగలేను. అందుకే నైట్ షూట్స్‌లో మేల్కొని ఉండేందుకు నాలోని చిత్రకారిణికి పని చెబుతుంటా. నా బ్యాగ్‌లో ఎప్పుడూ డ్రాయింగ్ బుక్, స్కెచెస్, క్రేయాన్స్ కచ్చితంగా ఉంటాయి. రాత్రిపూట షూట్స్‌లో నిద్రొస్తుందంటే చాలు.. వెంటనే ఆ బుక్ బయటకు తీసి బొమ్మలేయడం.. వాటికి రంగులు దిద్దడం లాంటివి చేస్తుంటా. అలా నన్ను నేను పెయింటింగ్‌లో బిజీగా ఉంచడం వల్ల నిద్ర దరి చేరకుండా ఉంటుంది. అలా ఇప్పటి వరకు చాలా డ్రాయింగ్ బుక్స్‌ని నింపాను" అని సాయిపల్లవి ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 'రామాయణ' సినిమాతో పాటు తమిళంలో 'ఓం', మణిరత్నం చిత్రాల్లో నటిస్తోంది.



# సంగీతమనేది వారసత్వం కాదు... వరం... జగమే సంగీతం ట్రైలర్




ఎన్ని పాశ్చాత్య సంగీత పిల్ల కాలువలు పుట్టినా, అన్నింటికీ అమ్మ శాస్త్రీయ సంగీతమే' అంటున్నారు ప్రకాశ్‌రాజ్. శ్రీకాంత్, మధుబాల, అక్షయ్ లఘుసాని, సుస్మిత శెట్టిలతో కలిసి ఆయన కీలక పాత్రలో నటించిన వెబ్‌సిరీస్ 'జగమే సంగీతం'. పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ సెప్టెంబరు 4వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్ విడుదలైంది.'సంగీతమనేది వారసత్వం కాదు.. వరం.. ', 'స్వచ్ఛమైన స్వరం.. నిజమైన ప్రేమ.. పారదర్శకంగా ఉంటాయి' వంటి సంభాషణలు మెప్పిస్తున్నాయి. చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల తన 'గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్' బ్యానర్‌పై దీన్ని నిర్మించారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. ఈ సిరీస్‌లో సుమన్, సిజ్జు మేనన్, షఫీ, ఝాన్సీ, రఘు బాబు, రాకెట్ రాఘవ, నాగి జబర్దస్త్, రూప లక్ష్మి తదితరులు నటించారు.ట్రైలర్ విడుదల సందర్భంగా దర్శకుడు పల్నాటి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ.. "జగమే సంగీతం'లో అద్భుతమైన కథతో పాటు, ఆ కథకు ప్రాణం పోసే సంగీతం కూడా ఉంటుంది. ప్రేమ, ఆశలు, గుర్తింపు, జీవితం, ఫ్యామిలీ ఎమోషన్స్‌కి సంబంధించిన అంశాలను చూపిస్తుంది. ఆర్టిస్టులంతా కూడా ఈ కథకు ప్రాణం పోశారు. విశాల్ సంగీతం పాత్రలన్నంటినీ కలిపే దారంగా మారింది. ప్రేక్షకులు కేవలం సంగీతంతోనే కాకుండా, ఈ పాత్రలు సాగించే భావోద్వేగ ప్రయాణంతో కూడా కదిలిపోతారని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.

# ఐఏఎస్ కావాలనుకున్నా



అవకాశం వస్తే చాలు.. సినీరంగంలోకి వచ్చి తెరపై తమని తాము చూసుకొని మురిసిపోవాలనుకుంటుంటారు చాలా మంది. కానీ బాలీవుడ్ నాయిక యామీ గౌతమ్ మాత్రం.. చిత్రపరిశ్రమకు రావాలని అనుకోలేదట. ఐఏఎస్ అధికారి కావాలని అనుకుందట. శక్తిమంతమైన పాత్రలు, వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే కథానాయికీమె. తనదైన నటనతో మెప్పించే ఈ తార.. ఓ సందర్భంలో కెరీర్ తొలినాళ్ల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది."కెరీర్ గురించి పలు ఆలోచనలు ఉండటంతో చిత్రపరిశ్రమ ఎప్పుడూ నా ప్రాధాన్యతగా ఉండేది కాదు. ఒక భిన్నమైన రంగంలో రాణించాలనుకుంటున్నానని నాన్నతో చెప్పా. అందుకే న్యాయశాస్త్రం కూడా చదివాను. నేను మంచి విద్యార్థినిని. నటన గురించి బయట పెద్దగా మాట్లాడేదాన్ని కాదు. కానీ సినిమాలంటే అమితమైన ఇష్టం ఉండేది. సినిమాలు చూస్తూ.. ఆ పాత్రలను నేను పోషిస్తున్నట్లు మనసులో ఊహించుకునేదాన్ని. నా ఊహలు కలలుగానే మిగిలిపోతాయనుకున్నా. ఎందుకంటే నటన దిశగా అడుగులు వేసే ధైర్యం నాకుంటుందని ఎప్పుడూ అనుకోలేదు. ఆ తర్వాత ఒక టెలివిజన్ షో కోసం ఆడిషన్ ఇవ్వమని కుటుంబ సభ్యులు, స్నేహితులు చాలా ప్రోత్సహించారు. మా నాన్న ఇంట్లోనే నా ఆడిషన్‌ను ఫోన్లో చిత్రీకరించి.. దర్శకుడికి పంపించార"ని ఆనాటి సంగతుల్ని గుర్తుచేసుకుంది యామి. ప్రస్తుతం ఆమె 'నయీ నవేలి'తో బిజీగా ఉంది.

# నాది రాతి గుండె.. అలాంటిది 'ఇరుముడి' చూసి ఏడ్చేశా : రవితేజ

"హిందీలో రాజ్‌కుమార్ హిరాణీ చిత్రాలు చూస్తే భావోద్వేగంతో కన్నీళ్లు వచ్చేస్తాయి. తెలుగులో అలాంటి భావోద్వేగానికి గురి చేసిన సినిమా 'ఇరుముడి" అన్నారు కథానాయకుడు రవితేజ. ఆయన.. ప్రియా భవానీ శంకర్ జంటగా నటించిన ఈ సినిమాని శివ నిర్వాణ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. బేబీ నక్షత్ర, సాయికుమార్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలై విజయవంతంగా నడుస్తోంది. సోమవారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్‌ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హీరో రవితేజ మాట్లాడుతూ.. "కరోనా సమయంలో ఓటీటీలో తమిళ, మలయాళ సినిమాలు చూసి.. ఇలాంటి కథలు మనకు రావేంటని అనుకునేవాళ్లం. ఇప్పుడీ చిత్రం ఆ మూలాలున్న కథతోనే వచ్చింది. నిజానికి నాది రాతి గుండె. నాకు సాధారణంగా ఏడుపు రాదు. అలాంటిది ఈ చిత్రం చూసి ఏడ్చేశాను. శివ నాకు ఈ కథ, త్రినాథ్ పాత్ర చెప్పి.. టైటిల్ వినిపించగానే సూపర్ అన్నా. ఇలాంటి మంచి ఫీల్ ఉన్న సినిమాని ప్రేక్షకులకు అందించినందుకు తనకు అభినందనలు. జీవీ ప్రకాశ్ సంగీతం ఈ చిత్రానికి ఆత్మ. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఆ మ్యూజిక్‌తో అప్రయత్నంగా ప్రేక్షకులకు కళ్లలో నీళ్లు వచ్చేస్తున్నాయి. వాళ్ల స్పందన చూస్తుంటే నా కళ్లు చెమర్చాయి. మా అమ్మాయి మోక్ష కూడా ఈ చిత్రం చూస్తూ కన్నీళ్లు పెట్టుకుంది. ఎప్పుడో 20ఏళ్ల క్రితం థియేటర్‌కి వచ్చిన వాళ్లు మళ్లీ ఈ సినిమా చూడటానికి థియేటర్‌కి




రావడం కూడా చాలా భావోద్వేగానికి గురి చేసింది. నిజంగా ఈ ఆనందం మామూలుది కాదు" అన్నారు."నిన్ను కోరి', 'మజిలి' నన్ను తెలుగు వారి ఇళ్లలోకి తీసుకెళ్తే.. ఈ 'ఇరుముడి' నన్ను వాళ్ల హృదయాల్లోకి తీసుకెళ్లింది. ఈ చిత్రం కోసం మేమంతా ఒక యుద్ధంలా పని చేశాం. సమష్టి కృషి వల్లే ఇంతటి విజయం సాధ్యమైంది. దర్శకుడికి హీరో స్వాతంత్ర్యం ఇస్తే ఇలాంటి మంచి చిత్రాలు వస్తాయి. ఈ సినిమాలో ఇంటర్వెల్‌కి ముందు రవితేజని కొడతారు. 'నన్ను కొడితే అభిమానులు ఒప్పుకుంటారా' అని ఆయన అనుంటే ఇలాంటి చిత్రం వచ్చేది కాదు. మేము కథ చెప్పేటప్పుడు ఎలాంటి లెక్కలేసుకోలేదు. ప్రేక్షకుడికి కథని కనెక్ట్ చేయాలన్న ఉద్దేశంతో పని చేశాం. దీంట్లో మణెమ్మ పాత్రలో నక్షత్ర ఎంతలా జీవించిందో ప్రేక్షకుల రియాక్షన్స్ చెప్తున్నాయి. అలాగే కావేరి పాత్రని ప్రియా చాలా సహజంగా చేసింది" అన్నారు దర్శకుడు శివ నిర్వాణ.నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ మాట్లాడుతూ.. "ఒక సినిమా విడుదలైన రోజున్నరలోనే లాభాల్లోకి రావడం గత 50ఏళ్లలో ఎప్పుడూ జరగలేదని డిస్ట్రిబ్యూటర్లు చెప్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రాన్ని మేము చేయడం అదృష్టంగా భావిస్తున్నాం. దీనికి ఎదురు లేదు. మరో నాలుగు వారాలు ఇది వెళ్తూనే ఉంటుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, ప్రియా భవానీ, స్వసిక, విష్ణు శర్మ, అనంత శ్రీరామ్, నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775